భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసార్చన

రామయ్య సన్నిధిలో ప్రిన్సిపల్ చీఫ్ ఇంజినీర్

భద్రాచలం, మే 11: సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శనివారం అంతరాలయంలో అర్చకులు స్వర్ణ తులసార్చన నిర్వహించారు. నిత్యకల్యాణంలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనాన్ని వైదిక సిబ్బంది నిర్వహించారు. అదేవిధంగా స్వామి వారిని రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ ఇంజినీరు కే రామకృష్ణ, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు సువర్ణ దర్శించుకున్నారు. వీరికి అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

మాట్లాడుతున్న డీఎస్పీ అబ్దుల్ రహమాన్

జూలూరుపాడు, మే 11: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలు సహకరించాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. మండల కేంద్రంలోని ఆర్‌కే ఫంక్షన్‌హాల్‌లో సర్కిల్ పరిధిలోని పోలీసు, ఫారెస్ట్ సిబ్బందికి ఎన్నికల విధుల పట్ల శనివారం ఆయన అవగాహన కల్పించారు. సమస్యాత్మక గ్రామాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఓటర్లతో ప్రవర్తించాల్సిన తీరును సిబ్బందికి వివరించారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లను అనుమతించవద్దని తెలిపారు. కార్యక్రమంలో సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై జీవన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

లక్ష్మీదేవిపల్లి, మే 11: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. మండలంలోని శేషగిరినగర్ మాజీ సర్పంచ్ కిషన్ తన అనుచరులతో కలిసి శనివారం పార్టీలో చేరారు. వారికి కొట్టి వెంకటేశ్వరరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నామా గెలుపు కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉర్దూఘర్ మాజీ చైర్మన్ అన్వర్‌పాషా, రామూర్తి, సురేష్ పాల్గొన్నారు.

కొత్తగూడెం అర్బన్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాల్వంచలో..

చుంచుపల్లిలో..

బీఆర్ఎస్ అభ్యర్థులు నామా, కవితను గెలిపించండి

ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించిన పార్టీ శ్రేణులు

కొత్తగూడెం అర్బన్, మే 11: ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావుకు తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్(టాడు) జిల్లా కమిటీ పూర్తి మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా పార్టీ కొత్తగూడెం ఇన్‌చార్జి ఉప్పల వెంకటరమణ సమక్షంలో స్థానిక పార్టీ కార్యాలయంలో ఆటో యూనియన్ సభ్యులు ర్యాలీగా వచ్చి తమ మద్దతు తెలిపారు. నామాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. జిల్లా అధ్యక్షుడు ధర్మపురి నగేశ్, ఉపాధ్యక్షుడు లకావత్ రమేశ్, మర్రి కృష్ణ, జలీల్, గిరి, మాటేటి వెంకట్, మాధవరావు, ప్రశాంత్, హుస్సేన్, పానీపురి రమేశ్, స్వామి పాల్గొన్నారు.

పాల్వంచ, మే 11: నామా గెలుపు కోరుతూ చివరిరోజు పాల్వంచలో బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు పాల్వంచలోని నెహ్రూనగర్ ప్రాంతంలో ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి నామాను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. దాసరి నాగేశ్వరరావు, విజయ్, శేఖర్‌రావు, రామకృష్ణ, కల్యాణి వెంకటరమణ, లక్ష్మీ త్రిపుర పాల్గొన్నారు.

చుంచుపల్లి, మే 11: మండలంలోని బాబూక్యాంప్ పంచాయతీలో ఎంపీటీసీ కూసన వీరభద్రం ఆధ్వర్యంలో నామాను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.ఇంటింటికి తిరుగుతూ నమూనా బ్యాలెట్ పత్రాలను పంపిణీ చేశారు. ఎల్దండి సదా మోహన్, ఎలుక చందర్, శివ, రవి పాల్గొన్నారు.

దమ్మపేట, మే 11: నామా నాగేశ్వరరావును గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ కార్యకర్తలు మండలంలోని ముష్టిబండ, మందలపల్లి, మొద్దులగూడెం, నాయుడుపేట, మల్కారం, ఆర్లపెంట, జగ్గారం తదితర గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. దొడ్డాకుల రాజేశ్వరరావు, రావు జోగేశ్వరరావు, దొడ్డా రమేష్, పర్వతనేని రామకృష్ణ, గారపాటి సూర్యనారాయణ పాల్గొన్నారు.

అశ్వారావుపేట రూరల్, మే 11: ఖమ్మం ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరావును గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ శ్రేణులు శనివారం సాయంత్రం వరకు మండలవ్యాప్తంగా ప్రచారం నిర్వహించారు. నాయకులు యుఎస్.ప్రకాష్, రమణారావు, అంకత మల్లికార్జునరావు, సంకా ప్రసాద్, కాసాని చంద్రమోహన్, తాడేపల్లి రవి, బిర్రం వెంకటేశ్వరరావు, తాండ్ర యుగంధర్, పుట్టా సత్యం, చిన్నంశెట్టి వెంకట నర్సింహం, నులకాని శ్రీను పాల్గొన్నారు.

రామవరం, మే 11 : నామా నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో శనివారం ఆమె కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఎండీ ఖాజా బక్ష్, ఎండీ గౌస్ షరీఫవ, మైను శమీ, సుందర్ పాసి, రాజు, కార్తీక్, సత్యనారాయణ, రహీం, యాకూబ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మాలోత్ కవిత గెలుపు కోరుతూ..

బూర్గంపహాడ్, మే 11: మహబూబాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ జడ్పీటీసీ శ్రీలత ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు శనివారం బూర్గంపహాడ్ మండలంలోని లక్ష్మీపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 13న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి కవితను గెలిపించాలని ఓటర్ల అభ్యర్థించారు. కార్యక్రమంలో లక్ష్మీపురం బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పోతిరెడ్డి గోవిందరెడ్డి, సొసైటీ డైరెక్టర్ మేడగం రామిరెడ్డి, నాయకులు పాలెం దివాకర్‌రెడ్డి, తాటి శ్రీను, యారం పున్నారెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, పవన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సంజీవరెడ్డి, లోకిరెడ్డి వెంకటసాత్విక్ రెడ్డి, ఉమ్మలరెడ్డి బాలశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

సారపాక, మే 11: స్థానిక ఐటీసీ గేటు వద్ద శనివారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కార్మికులను కలిసి మాలోత్ కవితను గెలిపించాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీశ్, పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీను, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్‌రెడ్డి, నాయకులు గుల్ మహ్మద్, చట్టు ఆంజనేయులు, బిర్రా సాయిబాబా, చుక్కపల్లి బాలాజీ, పంగి సురేశ్, కార్మికులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం, మే 11: మండలంలోని ఆర్లగూడెం, కోడివారిగుంపు, రేగుంట, లచ్చిగూడెం, మారాయిగూడెం, కొత్తపల్లి, రామచంద్రునిపేట గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి నాయకులతో కలిసి శనివారం ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఓటర్లను కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ఆరు గ్యారెంటీల అమలు కాలేదని ఓటర్లను వివరించి ఓట్లు అభ్యర్థించారు. నాయకులు సాగి శ్రీనివాసరాజు, కణితి రాముడు, అపకా వీర్రాజు, ఆర్లగూడెం మాజీ ఉప సర్పంచ్ కొర్సా నర్సింహారావు, దామెర్ల శ్రీనివాసరావు, సుబ్బారావు, శిలువకుమార్, వర్మరాజు, వెంకటేశ్ పాల్గొన్నారు.

టేకులపల్లి, మే 11: ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ ఆధ్వర్యంలో టేకులపల్లిలో భారీ ర్యాలీ జరిగింది. నాయకులు లక్కినేని సురేందర్‌రావు, జాలది అప్పారావు, బొమ్మెర్ల వరప్రసాద్, బోడ బాలు, చీమల సత్యనారాయణ, ఇస్లావత్ బాలునాయక్, రామకిషన్, భూక్యా లాలునాయక్, బోడ జ్యోతి, ఆమెడ రేణుక, భూక్యా పాపానాయక్, కిరణ్, రవి పాల్గొన్నారు.

పర్ణశాల, మే 11: దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికెళ్లి కారు గుర్తుపై ఓట్లు వేసి మాలోత్ కవితను గెలిపించాలని కోరారు. మండలంలోని దబ్బనూతుల, కమలాపురం, అంజిపాక, జెడ్ వీరభద్రాపురం, చింత గుప్ప, గౌరారం, పర్ణశాల, పెద్ద బండిరేవు, చిన్నబండ్రేవు, నల్లబెల్లి, తాటివారిగూడెం గ్రామాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజ్యలక్ష్మి, అన్నం సత్యనారాయణ మూర్తి, రాముడు, జానీపాషా, సాగి శ్రీనివాసరాజు, కొత్తూరు సీతారామరావు పాల్గొన్నారు.

సారపాక: ఐటీసీ గేట్ వద్ద ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

టేకులపల్లి : ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియ

రామవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాపు సీతాలక్ష్మి



బూర్గంపహాడ్: లక్ష్మీపురంలో ఎన్నికల ప్రచారంలో జడ్పీటీసీ శ్రీలత

పర్ణశాల: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బెల్ట్‌షాపుల్లో ఎన్నికల దోపిడీ!

అన్ని బ్రాండ్లపైనా అదనపు వసూళ్లు

ఫ్లయింగ్ స్క్వాడ్ దాడుల్లో పట్టుబడిన మద్యం (ఫైల్)

అశ్వారావుపేట, మే 11: మండలవ్యాప్తంగా బెల్ట్ దుకాణాదారులు మద్యం రేట్లను అమాంతం పెంచేశారు. ఎలక్షన్ సీజన్‌లో మద్యానికి డిమాండ్ పెరగడంతో మూడింతలు అదనంగా వసూలు చేస్తున్నారు. క్వార్టర్ బాటిల్‌పై ఎమ్మార్పీకంటే అదనంగా రూ.20 పెంచేశారు. శనివారంతో ఎన్నికల ప్రచారం పూర్తయింది. మద్యం దుకాణాలను శనివారం సాయంత్రం నుంచి ఎన్నికల సంఘం మూసివేయించింది. దీంతో బెల్ట్ దుకాణాదారుల దోపిడీ మరింత పెరిగినా పెరగొచ్చు. వీరు ఇప్పటికే భారీగా మద్యం బాటిళ్లను నిల్వ చేసినట్లు సమాచారం. మండలంలోగల మొత్తం ఆరు మద్యం దుకాణాల ద్వారా రోజువారీ వ్యాపారం సుమారు రూ.5 లక్షల వరకు ఉంటుంది. మండలంలోని దాదాపుగా అన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులు ఉన్నాయి. వీటి ద్వారా ఇదే వ్యాపారం రూ.10 నుంచి రూ.15 లక్షల వరకు ఉంటుందని అంచనా. దీనిపై ఎక్సైజ్ ఎస్సై రాజేశ్వరరావును 'నమస్తే' వివరణ కోరగా.. మండలంలోని బెల్ట్ దుకాణాలపై దాడులు చేస్తామన్నారు.

గిరిజన గ్రామాల్లో రక్త పరీక్షలు

అశ్వారావుపేట రూరల్, మే 11: మండలంలోని వినాయకపురం, గుమ్మడవల్లి పీహెచ్‌సీల పరిధిలోని మొద్దులమాడ, గాడ్రాల, వాగొడ్డుగూడెం గ్రామాల్లో మలేరియా బాధితులను గుర్తించేందుకు శనివారం రక్త పరీక్ష శిబిరాలను వైద్యులు నిర్వహించారు. మొద్దులమాడలో 372 మందికి, గాడ్రాల గ్రామంలో 261 మందికి, వాగొడ్డుగూడెంలో 121 మందికి రక్త పరీక్షలు చేశారు. డాక్టర్ ఎ.రాందాస్ నాయక్, డాక్టర్ మధులిక, సిబ్బంది ఆజ్మీర వెంకటేశరావు, శ్రీను, దుర్గమ్మ, రవి, గోపాల్, సతీష్, భాస్కర్, సత్యనారాయణ, ప్రసాద్, విజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నర్సుల సేవలు వెలకట్టలేనివి

మణుగూరు టౌన్, మే 11: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో పనిచేస్తున్న నర్సుల సేవలు వెల కట్టలేనివని టీబీజీకేఎస్ ఇన్‌చార్జి నాగెల్లి వెంకట్ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తుగా శనివారం ఏరియా ఆస్పత్రిలో నర్సులను సన్మానించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు చిన్నక్క, ఇజ్రాయిల్, పాండు, రంగయ్య, పద్దం శ్రీనివాస్, యర్రపు వినయ్, రేవన్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

టేకులపల్లి, మే 11: మండలంలో మద్యాన్ని ఎఫ్ఎస్‌టీ టీం అధికారి వాసవీరాణి శనివారం పట్టుకున్నారు. టేకులపల్లిలో 6.6 లీటర్లు, బిల్లుడుతండాలో 14.94 లీటర్ల మద్యం పట్టుకుని సీజ్ చేశారు.

తాగునీరు ఇవ్వండి మహాప్రభో..

ఖాళీబిందెలతో గాంధీనగర్ వాసుల ఆందోళన

గాంధీనగర్‌లో ఆందోళన చేస్తున్న కాలనీవాసులు

సారపాక, మే 11: సారపాకలో వారం రోజులుగా మంచినీటి సరఫరా లేకపోవడంతో శనివారం గాంధీనగర్ కాలనీ వాసులు ఖాళీబిందెలతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. ఐటీసీ నుంచి తాగునీటి సరఫరా జరుగుతుండగా నీటి సరఫరా ఆగడంతో పాటు ఇటు మిషన్ భగీరథ మంచినీరు కూడా రాకపోవడంతో కాలనీలో మంచినీటి సమస్య తలెత్తిందని ఆవేదన చెందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఈవో కంది మహేశ్ గాంధీనగర్‌లో మంచినీటి సమస్య తీర్చేందుకు సాయంత్రం వాటర్ ట్యాంకర్‌ను పంపడంతో మహిళలు నీటిని పట్టుకున్నారు. దీంతో మహిళలు ఆందోళన విరమించారు.

టేకులపల్లి : పైపు పగలడంతో గుంత కొట్టి నీళ్లు తీసుకెళ్తున్న గ్రామస్తులు

తాగునీటి కోసం 'భగీరథ' పాట్లు

టేకులపల్లి, మే 11: మండలంలోని గోలీయతండా పంచాయతీలో మిషన్ భగీరథ పైపులైన్ ఇటీవల పగిలింది. దానికి మరమ్మతు చేయకపోవడంతో తండా వాసులకు తాగునీటి సమస్య ఏర్పడింది. నీళ్లు రాకపోవడంతో గ్రామస్తులు ఆ పైప్‌లైన్ పగిలిన చోట శనివారం తవ్వారు. పగిలిన పైప్ నుంచి వస్తున్న నీటిని పట్టుకున్నారు. సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరుతున్నారు.

రోడ్డు, కల్వర్టు నిర్మాణానికి హామీ ఇస్తేనే ఓట్లేస్తాం..

ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేసిన గ్రామస్తులు

ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న అచ్యుతాపురం గ్రామస్తులు

దుమ్ముగూడెం, మే 11 : అపరిష్కృతంగా ఉన్న తమ గ్రామ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇస్తేనే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు వేస్తామని, లేదంటే ఎన్నికలను బహిష్కరిస్తామని కరాఖండిగా చెప్పారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం అచ్యుతాపురం గ్రామస్తులు. ఈ మేరకు గ్రామంలో ప్లకార్డులతో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ మండల కేంద్రమైన లక్ష్మీనగరం నుంచి అచ్యుతాపురం వరకు జడ్పీ రోడ్డు నిర్మాణం ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నదని, గ్రామంలో ఉన్న కల్వర్టు కుంగిపోయిందని తెలిపారు. దీనిపై సంబంధితశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నివించినా ఎవరూ పట్టించుకోలేదని, ఈసారి పట్టించుకోకపోతే ఎన్నికలను బహిష్కరిస్తామని తేల్చి చెప్పారు. ఈ మేరకు తీర్మానం చేసుకున్నట్లు తెలిపారు. లక్ష్మీనగరంలోని రేగుబల్లి ఆశ్రమ పాఠశాల నుంచి వస్తున్న మురుగునీరు నేరుగా చెరువులో కలవడంతో అంటువ్యాధులు ప్రబలుతున్నాయని, ఈ సమస్యను కూడా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిరసన తెలిపిన వారిలో అచ్యుతాపురం గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

తలపై సిమెంట్‌బ్రిక్ పడి వ్యక్తి మృతి

ఎర్రుపాలెం, మే 11 : తలపై సిమెంట్ బ్రిక్ పడి వ్యక్తి మృతిచెందిన ఘటన శనివారం మండలంలో చోటుచేసుకున్నది. కృష్ణా జిల్లా గంపలగూడెం గ్రామానికి చెందిన కొంగల సుధాకర్(35) సెంట్రింగ్ మేస్త్రీగా పనిచేస్తూ జీవనం గడుపుతున్నాడు. శఖనవీడులో పనిచేస్తున్న కూలీలకు సామాన్లు తీసుకువెళ్తుండగా ఎర్రుపాలెం గ్రామానికి చెందిన బిస్మిల్లా బ్రిక్స్ కంపెనీకు చెందిన ట్రాక్టర్‌లో బ్రిక్స్ తీసుకుని ఇనగాలి వైపు వెళ్తుండగా ట్రాక్టర్ పక్కన వెళ్తున్న సుధాకర్‌పై సిమెంట్ బ్రిక్ పడి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే మధిర ఆసుపత్రికి తరలిస్తుడగా సుధాకర్ మార్గమధ్యంలో మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

పాల్వంచ, మే 11: పాల్వంచ పట్టణంలోని కరకవాగు గ్రామానికి చెందిన వందలపు స్వాతి(40) శనివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. కుటుంబ సభ్యులు ఎవరూ ఇంట్లో లేని సమయంలో మధ్యాహ్నం ఇంట్లో ఉరేసుకొని మృతిచెందింది. పశువులకు మేతకోసం వెళ్లిన అత్త తిరిగి ఇంటికి వచ్చి చూడగా విగతజీవిగా కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. భర్త వెంకటేశ్వర్లు, కుమార్తె ఇద్దరు జగన్నాథపురంలోని ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. మృతిరాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KOTHAGUDEM** Branch Rep. by its Branch Manager it is stated that **Maloth Mounish** S/o. Srinivasa Rao, Aged : 29Years, **Occ:** Private Employee, **R/o.** H.No. 8-2-145/1, Writer basthi, Gollagudem, Kothagudem Town and Mandal, Bhadradri Kothagudem District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

AC Sheet roofed House in a plinth area of 600 Sq.Feet in the house Site of an extent of 152.6 sq.yards. in Sy.No. 141, bearing H.No.8-2-145/1, Writer Basthi, Gollagudem, Kothagudem Town and Mandal, Bhadradri Kothagudem District, bounded by : **EAST :** P.Shankar, **WEST:** A.Hamu,**NORTH:** B.Veeranna, **SOUTH :** MPL Road.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt :10.05.2024

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KOTHAGUDEM** Branch Rep. by its Branch Manager it is stated that **Kotte Raghavendra** S/o. Guravaiah, Aged : 47Years, **Occ:** Cooli,**R/o.** H.No. 21-1-95, Nehru Nagar, Palvoncha Town and Mandal,Bhadradri Kothagudem District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

SHEDULE OF THE PROPERTY

All that the cement Sheet roofed house with a plinth area of 200 Sq.Feet bearing H.No. 21-1-85/1, along with its house site to an extent of 175.5 Sq. yards or 146.72 Sq. Meters Situated at Nehru Nagar, Palvoncha Town and Mandal, Bhadradri Kothagudem District, and SRO Kothagudem bounded by : **EAST :** House of Kilaru Panthulu Garu, **WEST:** 6 Feet width Gully, **NORTH:** Houses of Bandi Chittemma and Rama Rao,**SOUTH :** House of Ijjarapu Jaggunaidu.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt :09.05.2024

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KOTHAGUDEM** Branch Rep. by its Branch Manager it is stated that Smt.**Kotte Sarojana** W/o. Guravaiah, Aged : 60Years, **Occ:** House wife, **R/o.** H.No. 21-55/3, Nehru Nagar, Palvoncha Town and Mandal,Bhadradri Kothagudem District is creating mortgage against her property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

SHEDULE OF THE PROPERTY

All that the open place to an extent of 156.2 Sq.yards or 131.21 Sq.Meters Situated at Nehru Nagar, Palvoncha Town and Mandal, Bhadradri Kothagudem District, and SRO Kothagudem bounded by : **EAST :** House of Kilaru jagannadham 39'.8", **WEST:** Municipality Road 37'.0', **NORTH:** Municipality Road 37'.0', **SOUTH :** Places of Kola Karuna and Jyothi Kavitha.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt :09.05.2024

ఎదురుకాల్పుల్లో మృతిచెందిన 12 మృతదేహాలు స్వాధీనం

కొత్తగూడెం క్రైం, మే 11 : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా గంగలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని పీడియా అడవుల్లో శుక్రవారం జరిగిన ఎదురు కాల్పుల ఘటనలో మృతిచెందిన 12 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు శనివారం బీజాపూర్ జిల్లా కేంద్రానికి తరలించారు. అయితే మృతుల వివరాలను ఇంకా గుర్తించనట్లుగా తెలుస్తోంది. మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులతోపాటు ఆ పార్టీకి చెందిన కీలక నేతలు ఉన్నట్లు సమాచారం. ఘటనా స్థలం నుంచి మావోయిస్టులకు సంబంధించిన మందుగుండు సామగ్రితోపాటు ఆయుధ, వస్తు సామగ్రిని సైతం భారీ ఎత్తున పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

మందుపాతర పేలి యువతి దుర్మరణం

ఛత్తీస్‌గఢ్ ఏజెన్సీలో మావోయిస్టుల ఘాతుకానికి ఓ ఆదివాసీ యువతి బలైంది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా గంగలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని మల్లూర్ గ్రామానికి చెందిన యువతి శాంతి పూనెం శనివారం పని మీద బయటికి వెళ్లి వస్తోంది. ఈ క్రమంలో తెండుపత్తా తుండాయి వద్ద పోలీస్ బలగాలను టార్గెట్ చేస్తూ మావోయిస్టులు అమర్చిన మందుపాతరపై శాంతి కాలు వేయడంతో అది ఒక్కసారిగా విస్ఫోటనం చెందింది. పేలుడు ధాటికి తీవ్రంగా గాయపడిన శాంతి పరిస్థితి విషమించి మృతి చెందింది. ఘటనపై గంగలూరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మావోయిస్టు హతం

ఛత్తీస్‌గఢ్ ఏజెన్సీలో మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య శనివారం జరిగిన ఎదురు కాల్పుల్లో ఓ మావోయిస్టు హతమయ్యాడు. ధమ్‌తారి జిలాల్లో భద్రతా బలగాలు సెర్చింగ్ ఆపరేషన్స్ నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో శనివారం దౌడ్‌పండ్రిపారి-సొందూర్ అడవుల్లో మావోయిస్టులు తారసపడి జవాన్లపైకి కాల్పులు జరిపారు. దీంతో ఇరువర్గాల మధ్య సుమారు 15 నిమిషాలపాటు భీకరపోరు జరిగింది. జవాన్ల ధాటికి తాళలేక మావోయిస్టులు దట్టమైన అడవిలోకి పారిపోయారు. కాల్పుల విరమణ తర్వాత జవాన్లు ఆ ప్రాంతాన్ని తమ అధీనంలోకి తీసుకుని గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఘటనా స్థలం నుంచి ఎదురుకాల్పుల్లో మృతి చెందిన మావోయిస్టు మృతదేహంతోపాటు వారికి సంబంధించిన ఆయుధ, వస్తు సామగ్రిని జవాన్లు స్వాధీనం చేసుకున్నారు.

'పేట'లో పెరిగిన ఓటర్లు

అశ్వారావుపేట, మే 11 : అశ్వారావుపేట నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య స్వల్పంగా పెరిగింది. గత అసెంబ్లీ ఎన్నికలకంటే 3,213 మంది ఓటర్లు పెరిగారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య 1,54,561 మంది ఉన్నారు. తాజా ఓటర్ల జాబితాలో ఈ సంఖ్య 1,59,174కు చేరింది. అశ్వారావుపేటలో అత్యధికంగా 1,212 మంది ఓటర్లు పెరిగారు.

మూర్తికి రేగా నివాళి

మణుగూరు టౌన్, మే 11: మండలంలోని ఆదర్శనగర్ బస్తీకి చెందిన బాలాజీ స్వీట్ షాప్ యజమాని చుక్క మూర్తి అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు శనివారం మూర్తి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నాయకులు అడపా అప్పారావు, కుర్రి నాగేశ్వరరావు, కృష్ణ, శ్రీను ఉన్నారు.

పెద్దమ్మగుడిలో ఎమ్మెల్యే పూజలు

పాల్వంచ రూరల్, మే 11: మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో శనివారం శ్రీకనకదుర్గ అమ్మవారిని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆయనకు ఆశీర్వచనం పలికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఎమ్మెల్యే వెంట డీసీఎంఎస్ చైర్మన్ శ్రీనివాసరావు, హర్షరెడ్డి ఉన్నారు.

బీజేపీ తీరు మార్చుకోవాలి

రామవరం, మే 11: ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని ముస్లింలపై బీజేపీ తీరు మార్చుకోవాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా అన్నారు. అందరూ అన్నదమ్ముల్లా కలిసి ఉంటే బీజేపీ మత విద్వేషాలు పెట్టి వారిని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందని, ఈ ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ